తేది : 22-01-2022

శ్రీయుత గౌరవనీయులైన Managing Director,
Co-operative, Electric Supply Society Ltd.,
సిరిసిల్లా - 505301, తెలంగాణ రాష్ట్రం గారికి...

213
28-01-2022.

ఆర్యా!

విషయము : డిస్ట్రిబ్యూషన్ మరియు రిటేల్ సప్లయి చేస్తున్న కంపెనీల టారిఫ్ ప్రతిపాదన, ఇతర విషయాలపైన అభ్యంతరములు మరియు సలహా గురించి...

సందర్భము : 1. గౌరవనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి తేది 29-12-2021 బహిరంగ ప్రకటన సందర్భముగా

2. తమరు నిర్వహించే డిస్కమ్‌ల బహిరంగ విచారణలో నాకు వ్యక్తిగతముగా మాట్లాడడానికై 3 నిమిషాల సమయం ఇవ్వగలరని ప్రార్థన.

× × ×

1. విద్యుత్ ప్రమాదాల్లో గాయపడిన / చనిపోయిన వారి వివరాలు TS SPDCL వారు TS NPDCL వారు వారి ARR లలో సమాచారం ఇచ్చారు. CESS వారు ఇవ్వలేదు, ఇవ్వగలరు. Ex-gratia చెల్లించిన, చెల్లించని వారి వివరాలు 2020-21, 2021-22 సం॥లు ఇవ్వగలరు.

2. ఫిర్యాదుల కొరకు Toll Free No. ఉందా? ఉంటే నెంబర్‌కు, దాని వినియోగదారులకు ఎలా తెలియజేస్తున్నారు. Toll Free No. ద్వారా గత రెండు ఆర్థిక సంవత్సరాలలో వచ్చిన ఫిర్యాదులు ఎన్ని? DTR Failure కు మిగతా విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన మొత్తం ఫిర్యాదుల CESS పరిధిలో ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకున్న Average సమయం ఎంత?

3. వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ (DTR) చెడిపోయిన సందర్భాల్లో ప్రస్తుతం బాగు చేయడానికి ఉన్న విధానం ఏమిటి? వినియోగదారులు (రైతులు) బాధ్యత ఖర్చు ఎంత వరకు, సెస్ బాధ్యత ఎంత తెలుపగలరు.

4. వ్యవసాయ విద్యుత్ కొత్త కనెక్షన్‌లు తీసుకోవాలంటే ప్రస్తుతం ఉన్న విధానం ఏమిటి? ఎంత చెల్లించాలి? ఏ ఏ పనులు చేస్తుంది? ఏ ఏ పనులు (రైతులు) వినియోగదారులు చేయాలి? ఎన్ని Polls కు ఎంత?

5. రాష్ట్రమంతటా విద్యుత్ సరఫరాకు సంబంధించి TS SPDCL, TS NPDCL సేవలు అందిస్తుండగా సిరిసిల్లా ప్రాంత వాసులకు మాత్రం సహకార సంఘం (CESS) ద్వారా సరఫరా చేసుకుంటున్నాం. TS SPDCL, TS NPDCL కన్నా CESS వినియోగదారులకు ఏమి మేలు చేస్తోంది. వాటి కన్నా ఏదైనా అదనపు ఆర్థికభారం వినియోగదారునిపై వేస్తున్నారా? తెలుపగలరు. ఒకవేళ వల్ల లాభం ఉంటే ఆ స్ఫూర్తితో మనం ఇంకా కొన్ని CESS లు రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవచ్చును.

దీని ప్రతి :

సెక్రెటరీ, **TS ERC**, గారి ద్వారా గౌరవ కమిషన్‌కు సమర్పించడమైనది.

సంతకం

పేరు :